బీసీ జాగృతి సేన రాష్ట్ర కార్యదర్శిగా రఘునందనచారి

ముషీరాబాద్: బీసీ జాగృతి సేన రాష్ట్ర కార్యదర్శిగా చింతోజు రఘునందనచారిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నియమించారు. ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో చారికి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం గత 50 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేయడం వల్లే తెలుగు రాష్ట్రాలలోని బీసీలు చైతన్యమైయ్యారని తెలిపారు.

సదర్ ఉత్సవాలకు కేటీఆర్‌కు ఆహ్వానం



ముషీరాబాద్: రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు ఎడ్ల హరిబాబుయాదవ్ ఆధ్వ ర్యంలో ఈ నెల 22న ముషీరాబాద్‌లో నిర్వ హించే సదర్ వేడుకలకు మాజీ మంత్రి కేటీఆ ర్‌ను ఆహ్వానిస్తూ కార్డును అందజేశారు. ఆది వారం కేటీఆర్‌ను కలిసి వేడుల వివరాలను వివరించారు.హరియాణా, పంజాబ్ రాష్ట్రాల నుంచి భారీ దున్నలను సదరు ఉత్సవాలకు తీసుకువచ్చామని ఎడ్ల హరిబాబుయాదవ్ కేటీ ఆర్‌కు వివరించారు.

రామలింగేశ్వర స్వామికి అభిషేకం



నల్లకుంట: మాస శివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం న్యూ నల్లకుంటలోని శ్రీ సీతా రామాంజనేయ సరస్వతి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాం గణంలో గల శ్రీ పర్వత వర్ధిని సహిత రామలిం గేశ్వర స్వామి ఆలయంలో అర్చక స్వాములు శివుడికి అభిషేకం కావించారు. అనంతరం రామలింగేశ్వర స్వామిని పూలమాలలతో అలంకరించి, మారేడు(బిల్వ) దళములతో పూజలు కావించారు.

కల్లుగీత వృత్తిని ఆధునీకరించాలి



కవులు, కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కల్లుగీత వృత్తిని ఆధునీకరించి అభివృద్ధి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేక పోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెం కటరమణ మాట్లాడుతూ.... మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి చైర్మన్ బాలగొని బాలరాజ్ గౌడ్ మాట్లాడు తూ... ప్రకృతి పానీయమైన కల్లును ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

రైలులో బంగారు ఆభరణాలు చోరీ

కాచిగూడ: రైలు ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్ళిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిం ది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్ ప్రాంతానికి చెందిన వర్ష రంజిత్ రవి (40) ఈనెల 17న మన్మాడ్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో కాచి గూడకు వచ్చింది. లగేజీ బ్యాగ్‌ను పరిశీలిం చగా 58 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్లు గమనించింది.దీంతో వర్షా ఆదివారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

ప్రత్యేక ప్రార్థనలు చేయాలి

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ పాస్టర్స్ అప్రిసియేషన్ డే ఘనంగా నిర్వహించారు. మూసారంబాగ్ జీసెస్ కాల్ బిల్డింగ్‌లోని కార్యాలయంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్య క్షుడు ఎర్రోళ్ల అబ్రాహం మాణిక్యం, ప్రధాన కార్యదర్శి అనితా షిబారాణి పాస్టర్లకు సరి ఫికెట్లు అందజేశారు. హైదరాబాద్ చర్చి ఆఫ్ క్రైస్ట్, ఇంటర్‌నేషనల్ స్పీకర్ బీ.ఎస్. జయ పాల్ హాజరై బైబిల్ వ్యాకోపదేశం, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఐక్యత ఉంటూ ప్రపంచ శాంతి భద్రతల కోసం ప్రార్థనలు చేయాలని కోరారు. లూకానందరావు, బోడ సాల్మన్, శాంత్‌కుమార్, క్రిష్టఫర్, యేసు రత్నం, రాజేష్, బ్రదర్స్ సుదర్శన్, నవీన్, వెంకటేష్ నవీన్‌పాల్, భూషణ్, సంసోన్ పాల్గొన్నారు.

మాతృబాషకు కూడా ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మాతృభాషకు కూడా నూతన విద్యా విధానంలో ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఆంగ్లభాషతో పాటు మాతృభాష అయిన తెలుగు పైన కూడా దృ ష్టిని సారించాలని ఆయన సూచించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంబర్‌పేట మం డల రికగ్నైజ్డ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్యఅతి థిగా పాల్గొన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ... హైస్కూ ల్ స్థాయిలో వృత్తిపరమైన విద్యను కూడా నేర్పిం చాలని అన్నారు. నేటి సమాజంలో విద్య అందరికి ముఖ్యమైనదిగా మారిందని అన్నారు. అనంతరం ఎస్‌ఎస్‌సిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థు లతోపాటు టీచర్లను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు జె.రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం .రవి, కోశాధికారి జి. శోభారెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



కేటీఆర్ ను ఆహ్వానిస్తున్న నిరుద్యోగ జేఏసీ నేతలు వేంకటేష్, శంకర్‌నాయక్, రవికుమార్‌లు

చిక్కడపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయం లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని నిరుద్యోగ జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమం ఈ నెల 24న జలవిహార్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీ ఆర్‌ను, రాకేష్‌రెడ్డిలను ఆదివారం కలిసి ఆహ్వానిం చామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు పోరాడుతామని పోరాడుతామని కేటీఆర్ అన్నారని జేఏసీ నేతలు చెప్పారు.

బీసీ నేతల అరెస్ట్ అప్రజాస్వామికం

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా బీసీ నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వా మికమని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. శనివారం రాష్ట్ర బంద్ సంపూర్ణంగా జరిగిందని, బీసీ నేతలు గుజ్జ కృష్ణ, అల్లంపల్లి రామకోటి, పల్లగొర్ల మోడీరాందేవ్, టి.రాజ్ కుమార్, నిఖిల్, సాయిబాబాలపై కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అక్రమమని ఆయన తెలిపారు. బీసీ ఉద్యమకారులపై పోలీసులు కేసులు నమోదు చేయడం సరైన చర్య కాదని ఆయన పేర్కొన్నారు.

వరల్డ్ కరాటే ఫెడరేషన్ జడ్జి కనకరాజ్‌కు సత్కారం



కాచిగూడ: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏషియన్ ట్రయల్స్‌లో రిఫరీ కమిషన్ సభ్యు నిగా కీలక బాధ్యతలు నిర్వహించిన వరల్డ్ కరాటే ఫెడరేషన్ జడ్జి కనకరాజ్‌ను ఆదివారం సత్కరించారు. యోధ గోజోరియో అడ్వైజర్ రాదేశ్యాం తివారి, జివిఆర్ కరాటే అకాడమి డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్‌రెడ్డి, రఘుకు మార్, విఠల్ తదితరులు ఘనంగా సత్కరించి అభినందించారు.

నేడు నింబోలిఅడ్డలో సదర్ వేడుకలు

కాచిగూడ: దీపావళి పండుగ సందర్భంగా కాచిగూడ, నింబోలిఅడ్డ మహంకాళి దేవాలయం చౌరస్తాలో సదర్ వేడుకలను ఈ నెల 20న నిర్వహి స్తున్నట్లు అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర కార్యదర్శి కన్నె రమేష్ యాదవ్ తెలి పారు. సదర్‌మేళాలో పాల్గొన్న దున్నరాజులతో పాటు నిర్వహకులకు బహుమతులతో పాటు మెడల్స్‌ను అందజేస్తామని ఆయన తెలిపారు.

సదర్ వేడుకలకు కిషన్‌రెడ్డికి ఆహ్వానం

కాచిగూడ: సదర్ వేడుకలకు కేంద్ర మం త్రి జి.కిషన్‌రెడ్డిని ఆహ్వానిస్తూ ఆదివారం బర్కత్‌పురలోని ఆయన నివాసంలో కలిసి యాదవ సోదరులు ఆహ్వాన పత్రి కను అందజేశారు. అక్టోబర్ 22న మంగ ళవారం నారాయణగూడలో సదర్ వేడు కలకు నిర్వహిస్తున్నట్లు గాంధీకుటీర్ యాదవ సంఘం ప్రతినిధులు సందీప్ యాదవ్ తెలిపారు.

బంద్‌ను చూసైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర బంద్‌ను చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృ ష్ణయ్య సూచించారు. ఆదివారం బీసీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించేంత వరకు పోరాటం ఆగదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మిలియన్ మార్చ్ మాదిరిగానే బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం మరో మిలియన్ మార్చ్‌ను నిర్వ హించి తీరుతామని తెలిపారు. వారం పది రోజుల్లో దీనిపై బీసీ సంఘాల జేఏసీ ఉద్యమకార్యాచరణపై నిర్ణయం తీసుకుం టుందన్నారు. బంద్ సందర్భంగా బీసీ సం ఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

బంద్ సందర్భంగా దాడిచేసిన 8 మంది అరెస్టు

నల్లకుంట: శనివారం నల్లకుంట డివిజన్ పరి ధిలో చేపట్టిన బీసీ బంద్‌లో దుఖానాలు, ఓ పెట్రోల్ బంక్‌పై దాడులకు పాల్పడిన 8 మం దిని నల్లకుంట పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. ఎస్‌హెచ్‌వో మారుతీ ప్రసాద్ తెలిపిన మేరకు.. శనివారం తెలంగాణ వ్యాప్తం గా జరిగిన బంద్ సందర్భంగా నల్లకుంట శంక రమఠం మార్కెట్ సమీపంలో గల బజాజ్ ఎల క్ట్రానిక్స్ షో రూం, బర్కతపుర పరిధిలోని ఓ పెట్రోల బంక్, ఓ హోటల్, ఓ ప్రైవేటు కళాశాల తెరిచి ఉన్నాయి. బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ రోడ్లపైకి వచ్చిన కొందరు తెరిచి ఉన్న షాపులు, పెట్రోల బంక్‌లపై రాళ్ల దాడి చేశారు. ఆయా షాపుల యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆయా ప్రాంతాల్లోని సీసీ టీవీ పుటేజీ ఆధారం గా దాడులకు పాల్పడిన 8 మంది బీసీ నాయకులను గర్తించి శనివారం రాత్రి అదుపు లోకి తీసుకున్నారు. దాడులకు పాల్పడిన వారిలో గుజ్జ శ్రీకృష్ణ(56), పల్లగొర్ల పరమే ష(30), అల్లంపల్లి రామకోటి(47), సదావరి సాయి నిఖిల్(24), తంగేళ్ల రాజ్‌కుమార్(45), కాలపురెడ్డి సాయిబాబా(30), పోగుల తేజ(31), అనతుల రామమూర్తి గౌడ్ తదితరు లపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

24న బీసీల మహాధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న చిరంజీవులు, బాలరాజ్ గౌడ్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: 42శాతం బీసీ రిజ ర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఇందిరాపార్కు వద్ద నిర్వహించే చలో హైదరా బాద్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపునిచ్చింది. ఆదివారం చిక్కడప ల్లిలో జరిగిన విలేకర్ల సమావేశంలో బీసీ మేధా వుల ఫోరం చైర్మన్ చిరంజీవులు, సాధన సమితి కన్వీనర్ బాలగొని బాలరాజ్ గౌడ్, డాక్టర్ విశారదన్ మహారాజ్, అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్‌లు మాట్లాడారు. 42 శాతం రిజ ర్వేషన్ల పట్ల బిజేపీ కాంగ్రెస్ పార్టీలు తమ వైఖ రిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి



ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్

చిక్కడపల్లి: దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చేటప్పుడు ప్రమా దాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్ ప్రజలకు సూచిం చారు. ఆదివారం మాట్లాడుతూ.. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 17 బాణాసంచా షాపులు ఉన్నాయని వీటిలో కొత్తగా 3 షాపులు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు.బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలతో తల్లిదం డ్రులు దగ్గర ఉండాలన్నారు. రోడ్లపై రాకెట్లు కాల్చవద్దని , ఇతర తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 100, 8712660106, 8712660160, 8712660161 6305748077 నెం బర్లకు ఫోన్ చేయాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పంజగుట్ట: త్వరలోనే నిమ్స్ అభివృద్ధి కోసం కూల్చివేస్తున్న ఎర్రమంజిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో ఆదివారం పూర్వ విద్యార్థులు కలుసుకునా నరు. 1989 బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు కలు సుకుని ఆటాపాటలతో సందడి చేశారు. ఎర్రమం జిల్ పాఠశాలను నిమ్స్ అభివృద్ధి కోసం కేటాయిం చగా మెగా ఇంజినీర్స్ వారు ఎర్రమంజిల్ ప్రధాన రహదారిపై మరో పాఠశాల కట్టించారు. ఆ పాఠ శాల ఇటీవలే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమయ్యింది. దీంతో విద్యార్థులకు గత వారం రోజులుగా తరగతులు కొత్త పాఠశాల లోనే జరుగుతుండడంతో పాత పాఠశాల నిమ్స్ వారు త్వరలోనే కూల్చేయనున్నారు. అందుకే తాము చదువుకున్న పాఠశాలలో ఒకరోజు గడు పుదామని వచ్చినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా బిట్టు శ్రీని వాస్, ఉపాధ్యక్షుడిగా సునంద రెడ్డి, కార్యదర్శిగా ప్రేమ్‌రాజ్‌ను ఎన్నుకున్నారు.

15 శాతానికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పెంచాలి

హిమాయత్‌నగర్: ప్రస్తుతం అమలు చేస్తున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 15 శాతానికి పెం చాలని తెలంగాణ ఓసీ సంక్షేమ సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి కోరారు. అలాగే రిజర్వేషన్లను పటిష్టంగా అమలు చేయడా నికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించిన తెలంగాణ ఓసీ సంక్షేమ సంఘం దశాబ్ది ఉత్సవాల్లో సంఘం ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ గుప్తాతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకున్నారంటూ ఓసీలను ద్రోహులుగా చూస్తు న్నారని, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు పెడుతుందని, సీఎం రేవంత్‌రెడ్డి ఓసీల ఓట్లతో అధి కారంలోకి వచ్చారన్నారు. ఈ సమావేశంలో సం ఘం ప్రతినిధులు భూపతి శర్మ, పవన్ కుమార్, తిరుపతి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాధవ రెడ్డి, రవికుమార్ గుప్తా, దయాకర్ రెడ్డి, జగన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎల్బీనగర్: కాలనీ సమస్యలను పరిష్కరించి అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి అన్నారు. బృ ందావన్ మేడోస్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా కాలనీ సమస్య లపై కార్పొరేటర్ లచ్చిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కాలనీలోని అన్ని సమస్యలను పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాల నీలో మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవా సులు తెలుపగా ఈ సమస్యను పరిష్కరించేందుకు త్వరలో అధికారులతో కాలనీలో పర్యటించి రోడ్ల నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. శశికాం, జగ న్మోహన్ చారి, వేణు, రవితేజ, రాజు, అరుణ్,ర ఘుమారెడ్డి, సహదేవ్‌త్రిపాఠి పాల్గొన్నారు.